### డా.తెల్లం వెంకట్రావుకు

# మద్దతివ్వండి





**భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి**

భద్రాచలం టౌన్ శాంతినగర్ కాలనీలలో టీడీపీ నాయకులు మరియు ఐటీసీ ఉద్యోగుల సంఘం (టీఎన్‌టీ యూసీ) మాజీ అధ్యక్షులు పోటు రంగారావును వారి నివాసంలో మర్యాద భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జీ తాతా మధుసూదన్, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకటరావును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ.. డాక్టర్ తెల్లం వెంకటరావుకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతిరావు గారు, భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ గారు, తాంద్ర రమణారావు గారు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు



**◆కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇటెలిజేన్సి ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా



చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లితొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.